PRGI No: TGBIL/25/A0946

విశాలజ్యోతి

సమగ్ర తెలుగు దినపత్రిక

DK MEDIA
approved by Govt of INDIA, TELANGANA
OUR SERVICES
* NEWS PAPER * NEWS CHANNEL * DK GRAPHICS
* DK ADS & PROMOTIONS * DK PRINTERS * DK PUBLICATIONS
WE'RE HIRING REPORTERS
for more details 9440711117, www.vishalajyothi.com

వరంగల్ సంపుటి : 02 సంచిక : 87 సోమవారం, అక్టోబర్ 26 2026 , పేజీలు - 4 వెల : 5 రూ/-

ఎల్‌నినో ప్రభావంతో ఎండలు

50 డిగ్రీలకు చేరే అవకాశం

- గోదావరి నీటిని నిల్వచేస్తున్నాం..
- ప్రజలు అసాధారణ పరిస్థితుల్లో జాగ్రత్తగా ఉండాలి.

హైదరాబాద్:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అక్టోబరు 25 : తాగునీటి కష్టాలు తలెత్తకుండా తమ ప్రభుత్వం అప్రమత్తంగా ఉందని తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. ఎల్‌నినో ప్రభా వంతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో తాగునీటి సమస్య పరిష్కారానికి ముందస్తు చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. (ఆదివారం) దుమ్ము గూడెం ఆనకట్ట వద్ద నీటి నిల్వ పనులను మంత్రి తుమ్మల పరి శీలించారు. కుమ్మరి గూడెం వైపు ఒడ్డు నుంచి దుమ్ముగూడెం అవతల ఒడ్డుకు బోటులో చేరుకున్నారు. ఆనకట్టపైన ఒక మీటర్ ఎత్తున ఏర్పాటు చేస్తున్న ఇసుక బస్తాల పనులను పరిశీలించారు. త్వరితగతిన పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడారు. సూపర్ ఎల్‌నినో ప్రపంచానికి విపత్తులా మారిందని వెల్లడిం చారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో తాగునీటి గండం లేకుండా గోదావరి నీటిని నిల్వచేస్తున్నామని మంత్రి తుమ్మల నాగే శ్వరరావు చెప్పుకొచ్చారు. దుమ్ముగూడెం ఆనకట్టపై మీటర్ ఎత్తు న నీరు నిలిచేలా ఇసుక బస్తాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఒక టీఎంసీ నీళ్లు నిల్వ చేసేలా పనులు సాగుతున్నాయని అన్నా రు. ఎగువ నుంచి వరద ఉధృతి ఉన్నా ఇసుక బస్తాలు దెబ్బ తినకుండా జాగ్రత్తలు తీసుకుంటామని తెలిపారు.

'గత రెండేళ్లలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలను రద్దు చేయాలి'



న్యూ ఢిల్లీ :ఎన్నికల్లో ఈవీఎం వినియోగాన్ని వెంటనే నిలిపివేసి, అన్ని ఎలక్షన్లను బ్యాలెట్ పేపర్ల ద్వారానే నిర్వహించాలని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే కోరారు. గత రెండేళ్లలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. బంగాల్, హరియాణా, బిహార్, మహారాష్ట్రలో 'ఓట్ల చోరీ' ద్వారా ప్రభుత్వాలను ఏర్పాటు చేశారని, ఈ దొంగలందరినీ జైలుకు పంపిస్తామని అన్నారు. బిహార్ తొలి ముఖ్యమంత్రి డాక్టర్ శ్రీ కృష్ణ సింగ్ 139వ జయం తి ఉత్సవాల్లో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ప్రసంగించారు. =ూా సిద్ధాంతాన్ని నిర్మూలించే వరకు దేశంలో శాంతి ఉండదని వ్యాఖ్యాని ంచారు. నీతీష్ కుమార్ వంటి సోషలిస్ట్ నాయకులు, సిద్ధాంతాన్ని నమ్మే వ్యక్తులతో చేతులు కలపడం నాకు బాధ కలిగిస్తోందన్నారు. "నేడు మనం ఆర్ఎస్ఎస్ గురించి మాట్లాడితే ప్రజలు దానిని భిన్నంగా అర్థం చేసుకోవచ్చు. నిజానికి, మిమ్మల్ని లక్ష్యంగా చేసుకుంటు న్నారంటే దానికి కారణం మీరు ఆవిర్భవిం చినప్పటి నుంచి ఇదే పనిలో నిమగ్నమై ఉండ టమే. అందుకే మిమ్మల్ని లక్ష్యంగా చేసుకు ంటున్నారు. కాబట్టి, ఈ దేశంలో ఆర్ఎస్ఎస్ భావజాలం ఉన్నంత కాలం, శాంతి ఉండదు." అని అన్నారు.

'ఆపరేషన్ సింధూర్‌తో భారత్ చేరుకోలేని టార్గెట్ ఏదీ లేదని రుజువైంది'

న్యూ ఢిల్లీ :పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ జరిపిన 'ఆపరేషన్ సిందూర్' గురించి ఐఏఎఫ్ చీఫ్ ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆపరేషన్ సిందూర్ సందర్భంగా వెస్టన్ ఫ్రంట్ (పశ్చిమ సరిహద్దు)లో 1,200 కి.మీల వెడల్పు, 200 కి.మీల లోతు వరకు ఐఏఎఫ్ జరిపిన కచ్చితమైన, ప్రణాళికబద్ధమైన దాడులు తమ పరిధికి మించిన లక్ష్యం ఏదీ లేదని నిరూపించాయని అన్నారు. ఐఏఎఫ్ అనుసరిస్తున్న సామర్థ్య కేంద్రీకృత విధానానికి ఆపరేషన్ సిందూర్ ఒక నిదర్శనమని కొనియాడారు.

అర్నాబ్ తుఫాన్‌పై సీఎం చంద్రబాబు

హై అలర్ట్.

- ముందస్తు చర్యలకు ఆదేశం



అమరావతి, అక్టోబరు 25 : అర్నాబ్ తుఫాన్ నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. తుఫాన్ ప్రభావంపై సీఎం చంద్రబాబు (ఆదివారం) ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షకు సీఎస్ సాయిప్రసాద్, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా, జిల్లా కలెక్టర్లు, ఆర్టీజీ అధికారులు, వ్యవసాయ, విద్యుత్, ఇరిగేషన్, హోం శాఖ అధికారులు, హెల్త్, సివిల్ సప్లై, మునిసిపల్, పంచాయతీరాజ్ శాఖ అధికారులు హాజరయ్యారు.

ప్రయాణికులకు గుడ్‌న్యూస్ చెప్పిన ఆర్టీసీ

- రూ.600 తో వీక్లీ పాస్

హైదరాబాద్: హైదరాబాద్‌లో బస్సుల్లో ప్రతిరోజూ ఎంతోమంది ప్రయాణిస్తుంటారు. కొంత మంది ప్రత్యేకంగా నగరానికి వస్తుం టారు. వీరిని దృష్టిలో పెట్టుకొని టీజీఎస్ ఆర్టీసీ శుభవార్త చెప్పింది. గ్రేటర్? పరిధి లో ప్రయాణించే ప్రజలు, పర్యాటకులు, వ్యాపార పనుల నిమిత్తం నగరానికి వచ్చే వారి సౌకర్యార్థం టీజీఎస్ ఆర్టీసీ సరికొత్త పథకాన్ని అందుబాటులోకి తీసుకువచ్చింది. ప్రయాణికులకు ఆర్థిక భారాన్ని తగ్గించడంతోపాటు సులభతరమైన ప్రయాణాన్ని అందించే లక్ష్యంతో రూ. 600 వీక్లీ బస్?పాస్?ను ప్రారంభించింది. ఈ పాస్ కొనుగోలు చేసిన రోజు నుంచి వరుసగా ఏడు రోజులపాటు చెల్లుబాటు అవుతుందని అధికారులు తెలిపారు. ఈ కొత్త వీక్లీ పాస్ ద్వారా ప్రయాణికులు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ఏసీ బస్సులు సహా అన్ని రకాల సిటీ బస్సుల్లో అపరిమితంగా ప్రయాణించవచ్చు.

'ఓటును, దేశాన్ని కాపాడుకుందాం'

- అక్టోబర్ 30 నుంచి నవంబర్ 1 వరకు ఢిల్లీలోనే ఉండాలని పార్టీ ఎంపీలకు మల్లికార్జున ఖర్గే సూచించారు.
- నవంబర్ 1న భారీ ర్యాలీకి రాహుల్ గాంధీ పిలుపు

న్యూ ఢిల్లీ : ఓటర్ల జాబితాలో పేర్ల తొలగింపు, ఓట్ల చోరీ ఆరోపణలపై నిరసనగా నవంబర్ 1న ఢిల్లీలో భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ప్రకటించారు. 'సేవ్ ది ఓట్ సేవ్ ది కంట్రీ' పేరుతో జన మార్చ్, భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు వెల్ల డించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, రైతులు, కార్మికులు, మహిళలు, యువత, వ్యాపారులు సహా ప్రజాస్వామ్యంపై విశ్వాసం ఉన్న ప్రతి ఒక్కరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు.'ఓటర్ల జాబితాల నుంచి పేర్లను తొలగిస్తున్నారు. నిబంధనలను, చట్టాలను ఉల్లంఘిస్తున్నారు. అక్రమాలపై ప్రశ్నలు లేవనెత్తిన వారిపై లాఠీలతో దాడులు చేశారు. దీనిని ఏ పరిస్థితుల్లోనూ ప్రజలు మౌనంగా సహించరు. నవంబర్ 1న ఢిల్లీకి పదండి. ఓటును, దేశాన్ని కాపాడుకుందాం. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు పౌరులు ఉద్యమంలో భాగస్వాములు కావాలి. ఓటు మీది. పోరాటమూ మీదే' అంటూ రాంలీలా మైదాన్, ఢిల్లీ అని పోస్ట్?లో రాసుకొచ్చారు. అలాగే గమనిక అని తమ కార్యక్రమానికి విస్తృత ప్రచారం కల్పిస్తున్న బీజేపీ, దాని మిత్రపక్షాలకు వ్యంగ్యంగా కృతజ్ఞతలు తెలిపారు.

ఏపీకి తుపాను ముప్పు

హోంమంత్రి అనిత కీలక ఆదేశాలు

అమరావతి, అక్టోబర్ 25: ఏపీకి తుపాను ముప్పు ఉందని హోంమంత్రి అనిత కీలక ఆదేశాలు జారీ చేశారు. బంగాళా ఖాతంలో ఏర్పడిన వాయుగుండం అతి తీవ్ర తుపానుగా బలపడే నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్‌ప్రభుత్వం అప్రమత్తమైంది. తుపాను ప్రభావంతో రాష్ట్రంలో భారీ వర్షాలు.. ఈదురుగాలులు వీచే అవకాశం ఉండటంతో అధికార యంత్రాంగం హైఅలర్ట్‌లో ఉండాలని హోంమంత్రి అనిత ఆదేశించారు.సోమవారం నుంచి విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని, మంగళ, బుధవారాల్లో కోస్తాంధ్ర జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే సూచనలు ఉన్నాయని తెలిపారు. బుధవారం బాపట్ల-- విశాఖ తీరాల మధ్య తుపాను తీరం దాటే అవకాశం ఉందని.. ఆ సమయంలో గంటకు 115 నుంచి 125 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ప్రభావిత జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, క్షేత్రస్థాయి అధికారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రమాదకరంగా ఉన్న హోర్డింగులను వెంటనే తొలగించాలని.. అవసరమైతే తీరప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ముందస్తు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

దీపావళికి ముందు 'వోకల్ ఫర్ లోకల్'ను

బలోపేతం చేయండి

మన్ కీ బాత్‌లో పౌరులకు ప్రధాని మోదీ పిలుపు

న్యూ ఢిల్లీ :ప్రజలు షాపింగ్ చేసేటప్పుడు స్వదేశీ ఉత్పత్తులకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని మోదీ సంతోషం వ్యక్తంచేశారు. మార్కెట్‌లో వస్తువులు కొనుగోలు చేసేటప్పుడు స్థానిక, స్వదేశీ ఉత్పత్తులకే అత్యంత ప్రాముఖ్యం ఇస్తున్నారని తెలిపారు. దేశమంతా దీపావళి వేడుకలకు సిద్ధమవుతున్న తరుణంలో, స్థానిక కళాకారులు తయారు చేసిన ఉత్పత్తులను కొనుగోలు చేయాలని, 'వోకల్ ఫర్ లోకల్' కార్యక్రమాన్ని బలోపేతం చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పౌరులను కోరారు. ప్రజలు షాపింగ్ చేసేటప్పుడు స్వదేశీ ఉత్పత్తులకు అధిక ప్రాధాన్యం ఇవ్వడంపై ఆయన సంతోషం వ్యక్తంచేశారు. దేశవ్యాప్తంగా 'వోకల్ ఫర్ లోకల్' అనే స్ఫూర్తి బలంగా నాటుకుపోయిందని అన్నారు.

రాహుల్‌గాంధీకి తెలంగాణ ఒక

ఏటీఎంగా మారింది

హైదరాబాద్:రాహుల్ గాంధీ భారతదేశంలోనే అతిపెద్ద అబద్ధాలకోరని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్ అయ్యారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నాయకత్వంలో పనిచేసేందుకు ఖైరతాబాద్ యువ నాయకుడు జిబ్రాన్ షరీఫ్ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. జిబ్రాన్ షరీఫ్‌కు కేటీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. 2023 ఎన్నికలకు ముందు తెలంగాణలో గెలిచేందుకు రాహుల్ గాంధీ 420 వాగ్దానాలు చేశారు. వీటిలో 6 గ్యారంటీలు, 13 డిక్లరేషన్లున్నాయి.. వీటిని 100 రోజుల్లోగా నెరవేర్చాల్సి ఉంది.. కానీ 1,000 రోజులు గడిచినా ఒక్క వాగ్దానం కూడా నెరవేరలేదన్నారు. ఇప్పుడు తెలంగాణ ప్రజల ముందు రావడానికి భయపడుతున్నారన్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం రాహుల్ గాంధీ ఒక ఏటీఎం లాగా మారిందన్నారు. రేవంత్ రెడ్డి ఒక కార్డులాగా పనిచేస్తుంటే.. కాంగ్రెస్ పార్టీ ప్రజల సొమ్మును దోచుకుంటోందని, రాష్ట్రంలో అవినీతి పెరిగిపోయిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు మహమూద్ అలీ, తలసాని శ్రీనివాస్ యాదవ్‌తోపాటు పలువురు బీఆర్ఎస్ మైనార్టీ నాయకులు, కార్తకర్తలు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

ఏసీబీ తనిఖీలు

- హైదరాబాద్ జలమండలి అధికారి నుంచి రూ.2.40 లక్షలు స్వాధీనం

హైదరాబాద్: జలమండలి అధికారి కారులో ఉన్న రూ. 2.40 లక్షల నగదును ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. శనివారం రాత్రి 7 గంటల సమయంలో రాజ్?భవన్ రోడ్డులోని మెట్రో రెసిడెన్సీ అపార్ట్మెంట్ సమీపంలో ఏసీబీ అధికారులు తనిఖీలు చేపట్టారు. జాయింట్ డైరెక్టర్?గా పనిచేస్తున్న ఎ.శ్రీనివాస్ కారులో లెక్కల్లో చూపని రూ. 2.40 లక్షల నగదును గుర్తించారు. అనంతరం ఆ నగదును అవినీతి నిరోధక శాఖ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఆదాయపు పన్నుశాఖకు ఏసీబీ అధికారుల సమాచారం.

భారతీయ సంస్కృతి, సంప్రదాయాలపై విదేశాల్లోనూ

ఆదరణ పెరుగుతోంది

సిద్దిపేట జిల్లా, అక్టోబరు 25 : భారతీయ సంస్కృతి, సంప్రదాయాలపై విదేశాల్లోనూ ఆదరణ పెరుగుతోందని మెదక్ ఎంపీ రఘునందన్ రావు వ్యాఖ్యానించారు.

అమెరికాలోనూ అయ్యప్ప భక్తుల సంఖ్య క్రమంగా పెరుగుతోందని పత్రికల్లో కథనాలు వస్తున్నాయని పేర్కొన్నారు. (ఆదివారం) సిద్దిపేట లో ఘనంగా అలయ్ బలయ్ కార్యక్రమం నిర్వహిం చారు. కొం డ మల్లయ్య గార్డెన్‌లో బీజేపీ సీని యర్ నేత దూది శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి.

PRGI No: TGBIL/25/A0946
విశాలజ్యోతి
సమగ్ర తెలుగు దినపత్రిక

మామిడిపల్లిలో 77వ స్వచ్ఛ భారత్ కార్యక్రమం

- అనంత ఆంజనేయ స్వామి ఆలయ ఆవరణలో శ్రమదానం.. పరిశుభ్రతపై అవగాహన

ఆర్మూర్, అక్టోబర్ 25: ఆర్మూర్ మహాత్మ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం ఆర్మూర్ మున్సిపాలిటీ పరిధిలోని మామిడిపల్లి అనంత ఆంజనేయ స్వామి ఆలయ ఆవరణలో 77వ స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాల్లో పేరుకుపోయిన చెత్తాచెదారం, పిచ్చి మొక్కలు, పెరిగిన చెట్ల కొమ్మలను తొలగించి పరిసరాలను శుభ్రం చేశారు.ఈ కార్యక్రమానికి హాజరైన 9వ వార్డు కౌన్సిలర్ పోచంపాడు శ్రీనివాస్ మాట్లాడుతూ.. తన వార్డులోని ఆలయ ఆవరణను శుభ్రం చేయడం సంతోషంగా ఉందన్నారు. ప్రతి ఆదివారం స్వచ్ఛందంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్న మహాత్మ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు సుంకె శ్రీనివాస్‌ను అభినందించారు.ఆలయ అర్చకులు సైతం ఆలయ పరిసరాల్లో పరిశుభ్రత కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని పేర్కొంటూ సంస్థ సభ్యులను ప్రశంసించారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సుంకె శ్రీనివాస్ మాట్లాడుతూ..'ప్రతి ఆదివారం ఒక గంట' అనే నినాదంతో నిరంతరం స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వ హిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా 77వ ఆదివారం మామిడిపల్లి అనంత ఆంజనేయ స్వామి ఆలయంలో శ్రమదానం చేపట్టినట్లు వివరించారు.

పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, స్వచ్ఛ ంద సేవా కార్యక్రమాల్లో ప్రజలు భాగ స్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బి. ప్రశాంత్, జర్నలిస్ట్ రమేష్, రాజ్‌కుమార్

సుంకె నిశాంత్, యాద గిరి, ఆదిత్య, గుర్రం రాకేష్, డ్రైవింగ్ వేణు, సుమన్, కృష్ణవర్ధన్, రాజన్న, జంగిడి భోజ న్నతో పాటు గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, ఇతరులు పాల్గొన్నారు.

పోలీసు అమరవీరులకు ఘన నివాళి

- నిజామాబాద్‌లో దేశభక్తి ర్యాలీ.. జైహింద్ నినాదాలతో మార్మోగిన నగర వీధులు
- పూలాంగ్ చౌరస్తా నుంచి పోలీస్ హెడ్‌క్వార్టర్స్ వరకు 4 కిలోమీటర్ల మేర సైకిల్, బైక్ ర్యాలీ

నిజామాబాద్, అక్టోబర్ 25:
దేశ రక్షణ, అంతర్గత భద్రత కోసం ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ నిజామాబాద్ నగరంలో ఆదివారం దేశభక్తి ర్యాలీ నిర్వహించారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో చేపట్టిన సైకిల్, బైక్ ర్యాలీ జాతీయ జెండాల రెపరెపలు, జైహింద్ నినాదాల మధ్య ఉత్సాహంగా సాగింది.పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య ఐపీఎస్ ఆదేశాల మేరకు అదనపు డీసీపీ (అడ్మిన్) ఎన్. శుభం ప్రకాష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం ఉదయం 8 గంటలకు పూలాంగ్ చౌరస్తా వద్ద అదనపు డీసీపీ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. అక్కడి నుంచి ప్రగతి హాస్పిటల్, ఎల్ఐసీ చౌరస్తా, కోర్టు చౌరస్తా, ఎన్టీఆర్ చౌరస్తా మీదుగా పోలీస్ హెడ్‌క్వార్టర్స్ వరకు సుమారు నాలుగు కిలోమీటర్ల మేర ర్యాలీ కొనసాగింది. పోలీసులు, కళాశాల విద్యార్థులు జాతీయ జెండాలు చేతబూని పాల్గొని అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు.

అమరవీరుల త్యాగం చిరస్మరణీయం

ర్యాలీ అనంతరం నిర్వహించిన సమావేశంలో అదనపు డీసీపీ శుభం ప్రకాష్ మాట్లాడుతూ దేశ అంతర్గత భద్రత పరిరక్షణ కోసం నక్సలిజం, అసాంఘిక శక్తులు, మత విద్వేష శక్తులతో పోరాడుతూ ఎంతోమంది పోలీ సులు ప్రాణత్యాగం చేశారని గుర్తుచేశారు. వారి త్యాగాలు వెలకట్టలేనివని, సమాజం ఎప్పటికీ మరచిపోదని పేర్కొన్నారు.నేరాల నియంత్రణ, మాదకద్రవ్యాల నిర్మూ లన, మహిళల భద్రతలో పోలీసు శాఖ కీలక పాత్ర పోషిస్తోందని వివరించారు. పోలీసు యూనిఫాం ధరించడం ప్రతి ఒక్కరికీ గర్వ కారణమని, పోలీసు శాఖ ఒక కుటుంబంలా పనిచేస్తుందని అన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అమరవీరుల కుటుం బాలకు పోలీసు శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.అసాంఘిక కార్యకలాపాలపై సమాచారం ఇవ్వండి సమాజంలో శాంతిభద్రతలకు విఘా తం కలి గించే అసాంఘిక కార్యకలాపాలు ఎక్కడైనా గుర్తిస్తే ప్రజలు వెంటనే డయల్ 100కు సమాచారం అందించాలని అదనపు డీసీపీ విజ్ఞప్తి చేశారు. పోలీసులకు ప్రజలు సహ కరించడం ద్వారా నేరాల నియంత్రణలో భాగ స్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పలువురు సీఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, ఏఆర్, స్పెషల్ పార్టీ సిబ్బందితో పాటు పెద్ద సంఖ్యలో కళా శాల విద్యార్థులు పాల్గొన్నారు. పోలీసు అమ రవీరుల సేవలు, త్యాగాలను స్మరించుకుంటూ నిర్వహించిన ఈ ర్యాలీ నగరంలో దేశ భక్తి స్ఫూర్తిని చాటింది.

గుత్ప లిఫ్ట్ పనులు వెంటనే పూర్తి చేయాలి

- రూ.9 కోట్ల ప్రాజెక్టు అసంపూర్తిగా మిగలడం బాధాకరం
- అడవిమామిడిపల్లి, చిన్నపూర్, రామచంద్రపల్లి రైతులకు సాగునీటి ఇబ్బందులు
- యాసంగి సీజన్ నాటికైనా నీరందించేలా చర్యలు తీసుకోవాలి: ఈరవత్రి రాజశేఖర్

ఆర్మూర్, అక్టోబర్ 25:
ఆర్మూర్ నియోజకవర్గంలోని గుత్ప ప్రాంతంలో అసంపూర్తిగా నిలిచిపోయిన ఎత్తిపోతల పథకం, పైప్‌లైన్ పనులను వెంటనే పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించాలని ఈఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఈరవత్రి రాజశేఖర్ డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ హయాంలో మంజూరైన సుమారు రూ.9 కోట్ల విలువైన ప్రాజెక్టు పనులు వివిధ దశల్లో నిలిచిపోవడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం గుత్పలోని ఎత్తిపోతల పథకం నిర్మాణ ప్రాంతాన్ని పరిశీలించిన ఆయన మీడియాతో మాట్లాడారు.అసంపూర్తి పనులతో రైతులకు ఇబ్బందులుగుత్ప లిఫ్ట్ ఇరిగేషన్ పథకానికి సంబంధించి పంపింగ్ ప్రాంతం నుంచి పైపలైన్ పనులు పూర్తయినప్పటికీ, ఇతర నిర్మాణ పనులు పూర్తిస్థాయిలో అందుబాటులోకి రాలేదని రాజశేఖర్ పేర్కొన్నారు. అడవి మామిడిపల్లి, చిన్న పూర్, రామచంద్రపల్లి తదితర గ్రామాలకు ప్రయోజనం చేకూర్చాల్సిన ఈ ప్రాజెక్టు నిలిచిపోవడంతో రైతులకు సాగునీటి సమ స్యలు ఎదురవుతున్నాయని తెలిపారు. మోటా ర్లు, పైప్‌లైన్లు, ఇతర నిర్మాణ పనులకు సంబ ంధించిన ఏర్పాట్లు ఉన్నప్పటికీ పనులు పూర్తికాకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు.భూగర్భ జలాలు తగ్గుతున్నా పట్టింపేదీభూగర్భ జలాలు తగ్గుతున్న నేపథ్యంలో సాగు కోసం బోర్లపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని, కొన్ని ప్రాంతాల్లో వరి పం టలు ఎండిపోతున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నట్లు ఆయన తెలిపారు. కీలకమైన సాగునీటి ప్రాజెక్టు పనులు అసంపూర్తిగా ఉండటంతో రైతులు నష్టాలను ఎదుర్కోవాల్సి వస్తోందని అన్నారు. కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం, రాజకీయ కారణాల వల్లే పనులు నిలి చిపోయాయని ఆరోపించారు.యాసంగి నాటికి సాగునీరు అందించాలి ప్రభుత్వాలు మారుతున్నా రైతుల సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదని ఈరవత్రి రాజశేఖర్ విమర్శించారు. ఎన్నికల సమ యంలో ప్రజలకు ఇచ్చిన హామీలకు అను గుణంగా సమస్యల పరిష్కారంపై పాలకులు దృష్టి సారించాలని సూచించారు. అధికారులు, కాంట్రాక్టర్లు సమన్వయంతో పనిచేసి నిలిచిపోయిన పనులను వెంటనే పునఃప్రారంభించాలని, రానున్న యాసంగి సీజన్ నాటికి రైతులకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ప్రజా సంక్షేమం, గ్రామీణ అభివృద్ధికి సంబంధించిన పనులు నిర్లక్ష్యానికి గురికాకూడదని, రైతుల సమస్యల పరిష్కారం కోసం రానున్న రోజుల్లో మరింత గట్టిగా పోరాడతామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, రైతులు పాల్గొన్నారు.

మందులో కూల్ డ్రింక్స్ కలుపుకుని తాగుతున్నారా అయితే మీ ఆరోగ్యాన్ని పాడుచేసుకుంటున్నట్టే

శుభ కార్యమైనా, చెడు కార్యమైనా.. ఫంక్షన్ చిన్నదైనా, పెద్దదైనా ఈ రోజుల్లో మద్యపానం అనేది సర్వసాధారణంగా మారిపోయింది. ఏ ఫంక్షన్‌తో సంబంధం లేకుండా నిత్యం మద్యం సేవించే వాళ్లు కూడా చాలామందే ఉన్నారు. అయితే ఈ మద్యాన్ని కొందరు నీళ్లు కలుపుకుని తాగితే, మరికొందరు మాత్రం థమ్సప్ స్ప్రైట్ , సోడా లాంటి కూల్ డ్రింక్స్ కలుపుకుని తాగుతుంటారు. ఈ అలవాటు సరదాగా అనిపించినా ఆరోగ్యానికి అత్యంత ప్రమాదకరమని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇలా చేయడంవల్ల తెలియకుండానే తీవ్రమైన అనారోగ్య సమస్యల్లో చిక్కుకోవాల్సి వస్తుందని అంటున్నారు.శీతల పానీయాలలో ఉండే కార్బన్ డయాక్సైడ్‌ను, అధిక మోతాదులో ఉండే చక్కెరలను, ఆల్కహాల్‌ను శరీరం చాలావేగంగా గ్రహించేలా చేస్తాయి. సాధారణంగా అయితే నెమ్మదిగా రక్తంలో కలిసే మద్యం, వీటితో కలిపి సేవించినప్పుడు నేరుగా రక్త ప్రవాహంలోకి వేగంగా చేరుతుంది. దీని ఫలితంగా తాగిన వ్యక్తి అనుకున్నదానికంటే చాలా త్వరగా మత్తులోకి జారుకుంటారు. ఇలా మద్యం వేగంగా శరీరంలోకి చేరడం వల్ల రక్తపోటు అకస్మాత్తుగా పెరిగి గుండెపై తీవ్రమైన ఒత్తిడి పడుతుంది. ఇది దీర్ఘకాలంలో గుండె సంబంధిత వ్యాధులకు దారితీసే ప్రమాదం ఉంది. అంతేకాకుండా కూల్ డ్రింక్స్‌లో ఉండే అధిక చక్కెరలవల్ల రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు అమాంతం పెరిగిపోతాయి. ఇది ముఖ్యంగా మధుమేహం ఉన్నవారికి చాలా ప్రమాదకరం.ఆల్కహాల్‌కు సహజంగానే శరీరాన్ని డీహైడ్రేట్ (నిర్జలీకరణ) చేసే గుణం ఉంటుంది. దానికితోడు ఈ చక్కెర పానీయాలు కలిపినప్పుడు డీహైడ్రేషన్ సమస్య మరింత తీవ్రమవుతుంది. ఈ కారణంగానే మరుసటి రోజు హ్యాంగోవర్ కూడా చాలా ఎక్కువగా ఉండి తలనొప్పి, వికారం వంటి లక్షణాలు తీవ్రంగా బాధిస్తాయి. కాబట్టి మద్యపానం చేసేటప్పుడు ఇలాంటి మిశ్రమాలకు దూరంగా ఉండటమే శ్రేయస్కరమని వైద్యులు సూచిస్తున్నారు. వీటికి బదులుగా నీళ్లు లేదా ఐస్ ముక్కలు కలుపుకోవడం కొంతవరకు సురక్షితమైన మార్గమని సూచిస్తున్నారు.

ఆర్మూర్ ఎలక్ట్రానిక్ మీడియా నూతన కార్యవర్గం ఎన్నిక

- అధ్యక్షుడిగా 10 టీవీ ప్రతినిధి దూద్వాట్ శ్రీనివాస్.. ఉపాధ్యక్షుడిగా షాదుల్లా

ఆర్మూర్, అక్టోబర్ 25: నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నియోజకవర్గ ఎలక్ట్రానిక్ శాటిలైట్ మీడియా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నియోజకవర్గ పరిధిలోని ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు సమావేశమై జర్నలిస్టుల ఐక్యత, హక్కుల పరిరక్షణ, సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు.నూతన కార్యవర్గ అధ్యక్షుడిగా 10 టీవీ ప్రతినిధి దూద్వాట్ శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా సాక్షి టీవీ ప్రతినిధి షాదుల్లా, ప్రధాన కార్యదర్శిగా టీవీ9 ప్రతినిధి చిరంజీవి ఎన్నికయ్యారు. హెచ్ఎం టీవీ ప్రతినిధి వంశీ కృష్ణకు బాధ్యతలు అప్పగించగా, టీవీ5 రిపోర్టర్ రాజేశ్వర్ గౌడ్ గౌరవ అధ్యక్షుడిగా, ఐ న్యూస్ రిపోర్టర్ నరేందర్ సలహాదారుగా నియమితులయ్యారు.ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ.. ఆర్మూర్ నియోజకవర్గంలోని ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సమష్టిగా కృషి చేస్తామని తెలిపారు. జర్నలిస్టుల మధ్య ఐక్యతను బలోపేతం చేయడంతో పాటు, వారి హక్కుల పరిరక్షణకు కట్టుబడి పనిచేస్తామన్నారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తుందని, ప్రజల గొంతుకగా నిలుస్తూ బాధ్యతాయుతమైన జర్నలిజానికి ప్రాధాన్యమిస్తామని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో శ్రవణ్, గణేష్ గౌడ్, రాజేష్, అజీమ్, సంతోష్, దిలీప్ గౌడ్, రాకేష్, సాజిద్ తదితర ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

మదన్‌పల్లిలో మహాలక్ష్మీ అమ్మవారికి ప్రత్యేక పూజలు

- బోనాలు సమర్పించిన భక్తులు.. మొక్కులు చెల్లించుకుని అమ్మవారి ఆశీస్సులు పొందిన వైనం

మక్లూర్, అక్టోబర్ 25: నిజామాబాద్ జిల్లా మక్లూర్ మండలం మదన్‌పల్లి గ్రామంలోని శ్రీ మహాలక్ష్మీ దేవాలయంలో గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహిఒచారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పిఒచి, నైవేద్యాలు సమర్పిస్తూ మొక్కులు చెల్లించుకున్నారు.అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని భక్తులు ప్రార్థించారు. ఆలయ ప్రాంగణం భక్తులతో సందడిగా మారింది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపాకటాక్షాలు పొందారు.

బూత్ స్థాయి నుంచి బీజేపీని బలోపేతం చేయాలి

- రానున్న రోజుల్లో రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం: జిల్లా అధ్యక్షుడు దినేష్ కులచారిబి

ఆర్మూర్, అక్టోబర్ 25: భారతీయ జనతా పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేస్తూ, ప్రతి బూత్‌లో పార్టీని పటిష్ఠం చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులచారి, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు వంశీ గౌడ్ సూచించారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.ఆర్మూర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి విచ్చేసిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులచారి, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు వంశీ గౌడ్‌లను బీజేవైఎం ఆర్మూర్ పట్టణ అధ్యక్షుడు ఉదయ్ గౌడ్ ఆధ్వర్యంలో నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పార్టీ బలోపేతానికి యువత క్రియాశీలకంగా పనిచేయాలని నాయకులు సూచించారు. కేంద్ర ప్రభుత్వ విధానాలు, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతోపాటు క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉంటూ పార్టీ విస్తరణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ ఆర్మూర్ పట్టణ అధ్యక్షుడు మందుల బాలు, రాష్ట్ర బీజేపీ నాయకుడు కంచేటి గంగాధర్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు కలిగోట ప్రశాంత్, బీజేవైఎం పట్టణ నాయకులు యామాద్రి వంశీ, మనీష్, నిఖిల్, సుజన్, వినోద్, రాము తదితర బీజేపీ, బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

వేసవి తాగునీటి అవసరాలు తీర్చడమే లక్ష్యం

- దుమ్ముగూడెం ఆనకట్టపై ఒక టీఎంసీ నీటి నిల్వకు చర్యలు
- ఇసుక బస్తాల ఏర్పాటు పనులను వేగవంతం చేయాలి
- ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో నీటి పొదుపుపై ప్రజలకు పిలుపు
- నీటి లభ్యతకు అనుగుణంగా రబీ పంటలు సాగు చేయాలి
- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

భద్రాద్రి కొత్తగూడెం(విశాల జ్యోతి): ఎల్‌నినో ప్రభావంతో రానున్న కాలంలో ఏర్పడే వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని గోదావరి జలాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని రానున్న వేసవిలో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. ఆదివారం అశ్వాపురం మండలం అమ్మగారిపల్లి గ్రామ పరిధిలోని దుమ్ముగూడెం ఆనకట్టను భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, సంబంధిత ఇంజినీరింగ్ శాఖల అధికారులతో కలిసి మంత్రి పరిశీలించారు. ఆనకట్టపై ఇసుక బస్తాలతో నీటిని నిల్వ చేసేందుకు చేపడుతున్న పనులను పరిశీలించిన మంత్రి పనుల పురోగతి గోదావరి నీటి ఇన్‌ఫ్లో అవుట్‌ఫ్లో వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అమ్మగారిపల్లి నుంచి దుమ్ముగూడెం వరకు పడవలో ప్రయాణిస్తూ ఆనకట్ట పరిస్థితిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. దుమ్ముగూడెం వైపు ఆనకట్టపై ఇసుక బస్తాలతో చేపడుతున్న పనులను మరింత వేగవంతం చేయాలని అవసరమైతే అదనపు కార్మికులను నియమించి పడవలను పెంచి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత ఇంజినీరింగ్ శాఖల అధికారులను ఆదేశించారు. ప్రపంచవ్యాప్తంగా ఎల్‌నినో ప్రభావంపై వాతావరణ శాస్త్రవేత్తలు వ్యక్తం చేస్తున్న అంచనాలను దృష్టిలో ఉంచుకుని ప్రజలు రైతులు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. వాతావరణ మార్పులు వ్యవసాయం విద్యుత్ ఉత్పత్తి పారిశ్రామిక రంగం ప్రజారోగ్యం పశుసంపదపై ప్రభావం చూపే అవకాశం ఉన్నందున ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజలను భయాందోళనలకు గురిచేయడం తమ ఉద్దేశం కాదని రానున్న పరిస్థితులను ముందుగానే అర్థం చేసుకుని నష్టాలను నివారించేందుకు ప్రజల్లో అవగాహన ఆత్మస్థైర్యం పెంపొందించడమే లక్ష్యమని తెలిపారు. ఈ ఏడాది వర్షపాతం లోటు నదులు వాగులు వంకల్లో తగ్గిన నీటి ప్రవాహాలు రిజర్వాయర్లలో పరిమిత నీటి నిల్వల కారణంగా భూగర్భ జలాలపై ఒత్తిడి పెరుగుతోందని మంత్రి పేర్కొన్నారు. అనేక ప్రాంతాల్లో బోర్ల నుంచి నీరు అందక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రానున్న వేసవిలో తాగునీటి అవసరాలను తీర్చడం ప్రధాన సవాలుగా మారే అవకాశం ఉందన్నారు. అందుబాటులో ఉన్న ప్రతి నీటి బొట్టును జాగ్రత్తగా వినియోగించుకోవాలని నీటి వృథాను నివారించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. దుమ్ముగూడెం ఆనకట్టపై ఇసుక బస్తాలను ఏర్పాటు చేసి గోదావరి నీటిని నిల్వ చేయడం ద్వారా రానున్న వేసవిలో తాగునీటి అవసరాలను తీర్చేందుకు ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపడుతోందని మంత్రి తెలిపారు. ఇంజినీరింగ్ అధికారుల సూచనల మేరకు ఆనకట్టపై సుమారు ఒక మీటర్ ఎత్తున ఇసుక బస్తాల పొరలను ఏర్పాటు చేసి దాదాపు ఒక టీఎంసీ నీటిని నిల్వ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. ఈ నీటి నిల్వ ద్వారా తాగునీటి అవసరాలకు అవసరమైన నీటిని అందించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. సాధారణంగా వేసవిలో గోదావరిలో నీటి ప్రవాహం తగ్గిపోయే పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఇప్పటి నుంచే నీటిని నిల్వ చేయడం అవసరమని తెలిపారు. ఆనకట్టపై ఇసుక బస్తాల ఏర్పాటు పనులను వేగవంతం చేసేందుకు రోజుకు 10 వేల నుంచి 15 వేల బస్తాలను ఏర్పాటు చేసేలా ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. సుమారు లక్షన్నర ఇసుక బస్తాలు అవసరం అవుతున్నాయన్నారు. అవసరాన్ని బట్టి కార్మికుల సంఖ్యను పెంచి పనులకు ఆటంకం కలగకుండా అదనపు పడవలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వాతావరణ శాఖ వర్ష సూచనలను పరిగణనలోకి తీసుకుంటూ గోదావరి ప్రవాహంలో వచ్చే మార్పులకు అనుగుణంగా పనులు నిర్వహించాలని ఎగువ ప్రాంతాల్లో వర్షాలు కురిసి ప్రవాహం పెరిగినప్పటికీ చేపట్టిన పనులకు అంతరాయం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ప్రస్తుత పరిస్థితుల్లో తాగునీటి పథకాలు నిరంతరాయంగా కొనసాగాలంటే నీటి నిల్వలను కాపాడుకోవడం అత్యంత అవసరమని మంత్రి స్పష్టం చేశారు. భద్రాచలంతో పాటు ఇతర ప్రాంతాల్లో తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని నీటి పంపిణీని సమన్వయంతో నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఆనకట్ట వద్ద నీటిని నిల్వ చేస్తూనే అవసరమైన ప్రాంతాలకు నీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఒక టీఎంసీ నీటి నిల్వ లక్ష్యాన్ని సాధించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. వ్యవసాయ రంగంపై ఎల్‌నినో ప్రభావం పడే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని రైతులు రబీ సాగులో ఆచితూచి నిర్ణయాలు తీసుకోవాలని మంత్రి సూచించారు. రిజర్వాయర్లలో నీటి నిల్వలు భూగర్భ జలాల లభ్యత విద్యుత్ సరఫరా పరిస్థితులను అంచనా వేసుకుని అందుబాటులో ఉన్న వనరులకు అనుగుణంగా పంటలను సాగు చేయాలని కోరారు. తక్కువ నీటితో పండే కూరగాయలు చిరుధాన్యాలు పప్పుధాన్యాలు ఆరుతడి పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. భూమిలో ఉన్న తేమ నీటి లభ్యత ఆధారంగా సాగు ప్రణాళిక రూపొందించుకోవాలని అధిక నీటి అవసరం ఉండే పంటల సాగు విషయంలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

ప్రస్తుత సీజన్‌లో అందుబాటులో ఉన్న గోదావరి జలాలను సమర్థవంతంగా వినియోగించుకుంటూ సాగులో ఉన్న పంటలను కాపాడేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి వివరించారు. రాజీవ్ లింక్ కెనాల్ ద్వారా సాగర్ ఆయకట్టుకు నీటిని అందించడంతో పాటు వైరా లంకసాగర్ ప్రాజెక్టుల్లో నీటి నిల్వలను పెంచేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. తుమ్మల చెరువు, సింగభూపాలెం, అన్నదైవం, మూసమామిడి వంటి చెరువులను నింపడం ద్వారా భూగర్భ జలాల పెంపు పశువులకు నీటి లభ్యత రైతుల సాగు అవసరాలకు ప్రయోజనం చేకూర్చేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.రైతులకు అవసరమైన విద్యుత్‌ను అందించడంతో పాటు పండించిన పంటలను కొనుగోలు చేయడం రైతు భరోసా వంటి సహాయక చర్యలను కొనసాగిస్తూ రైతాంగానికి అండగా నిలుస్తున్నామని మంత్రి తెలిపారు. రానున్న కాలంలో కరువు పరిస్థితులు ఏర్పడే ప్రాంతాల్లో చేపట్టాల్సిన చర్యలపై అఖిలపక్షంతో చర్చించి అవసరమైన సహాయ సహకారాల కోసం కేంద్ర ప్రభుత్వాన్ని సంప్రదిస్తామని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకం కింద ప్రజలకు ఉపయోగపడే పనులను చేపట్టాలని మంత్రి సూచించారు. పంట కాలువల మరమ్మతులు చెక్‌డ్యామ్‌ల నిర్మాణం చెరువుల్లో పూడికతీత గ్రామీణ రహదారుల అభివృద్ధి వంటి పనులకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా గ్రామీణ ఉపాధిని పెంచడంతో పాటు భవిష్యత్తులో నీటి వనరులను మెరుగుపరుచుకోవచ్చన్నారు. పశువులకు అవసరమైన చోట అడవి జంతువులకు కూడా నీటి లభ్యత కల్పించేలా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. ప్రస్తుత పరిస్థితులను ఎదుర్కొంటూనే భవిష్యత్తు అవసరాలకు ఉపయోగపడే శాశ్వత ఆస్తుల కల్పనపై అధికారులు దృష్టి సారించాలని తెలిపారు. నీటి పొదుపు విద్యుత్ పొదుపు ప్రజారోగ్య పరిరక్షణపై గ్రామస్థాయి నుంచి విస్తృత అవగాహన కల్పించాలని మంత్రి కోరారు. రైతు వేదికలు గ్రామసభల ద్వారా రైతులకు వాతావరణ పరిస్థితులు పంటల ఎంపిక నీటి వినియోగంపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. వ్యవసాయ ఉద్యానవన పట్టు పరిశ్రమ రెవెన్యూ శాఖల అధికారులు గ్రామస్థాయిలో సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు అవసరమైన సూచనలు అందించాలని ఆదేశించారు.

రానున్న కాలంలో నీటి కొరత తీవ్రం కాకుండా ముందస్తు చర్యలు తీసుకోవడంలో అధికార యంత్రాంగంతో పాటు ప్రజాప్రతినిధులు ప్రజలు కూడా భాగస్వాములు కావాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. నీటి వనరుల పరిరక్షణ తాగునీటి పొదుపు రైతులకు అవగాహన కల్పించడం వంటి అంశాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. దుమ్ముగూడెం ఆనకట్టపై ఒక టీఎంసీ నీటిని నిల్వ చేసే లక్ష్యాన్ని సాధించేందుకు సంబంధిత శాఖల అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ ఎస్ ఈ, అమ్మగారి పల్లి సర్పంచ్ కవిత, సంబంధిత శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ ఎగవేతదారులైన రైస్‌మిల్లర్లపై కేసులు

- సన్న బియ్యానికి బదులు దొడ్డు బియ్యం సరఫరా.. ఆరుగురిపై కేసుల నమోదు
- విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ దాడులతో మిల్లర్లలో కలకలం.. మరికొందరిపైనా చర్యలకు అవకాశం

నిజామాబాద్ క్రైం: కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) వ్యవహారంలో నిబంధనల ఉల్లంఘనకు పాల్పడిన రైస్‌మిల్లర్లపై అధికారులు చర్యలు చేపట్టారు. నిజామాబాద్ జిల్లాలోని పలు రైస్‌మిల్లులపై విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు తనిఖీలు నిర్వహించి, సన్న బియ్యానికి బదులుగా దొడ్డు బియ్యం సరఫరా చేసిన ఆరుగురు మిల్లర్లపై కేసులు నమోదు చేసినట్లు సమాచారం. ఈ పరిణామం జిల్లాలోని రైస్‌మిల్లుల వర్గాల్లో కలకలం రేపింది.సీఎంఆర్ ధాన్యం పక్కదారి పట్టిం చారనే ఆరోపణలుప్రభుత్వం కేటాయించిన ధాన్యాన్ని మర ఆడించి నిబంధనల ప్రకారం బియ్యం తిరిగి అప్పగించాల్సి ఉండగా, కొందరు మిల్లర్లు నిబంధనలను ఉల్లంఘించినట్లు అధికారులు గుర్తించినట్లు తెలుస్తోంది. సన్న బియ్యం సరఫరా చేయాల్సిన చోట దొడ్డు బియ్యం అందించిన వ్యవహారంపై విజిలెన్స్ అధికారులు దృష్టి సారించారు. ఈ క్రమంలో వివరాలు సేకరించి ఆరుగురిపై కేసులు నమోదు చేసినట్లు సమాచారం.సీఐడీ కార్యాలయంలో విచారణకసులు నమోదైన ఆరుగురు మిల్లర్లను సీఐడీ కార్యాలయానికి తీసుకెళ్లి విచారిస్తున్నట్లు తెలిసింది. సీఎంఆర్ ధాన్యం నిల్వలు, బియ్యం సరఫరా, ప్రభుత్వానికి తిరిగి అప్పగించాల్సిన పరిమాణం తదితర అంశాలపై అధికారులు వివరాలు సేకరిస్తున్నట్లు సమాచారం.మరికొందరిపైనా చర్యలకు అవకాశంజిల్లాలోని మరికొన్ని రైస్‌మిల్లుల వ్యవహారాలపైనా అధికారులు దృష్టి సారించినట్లు తెలుస్తోంది. తనిఖీల్లో వెల్లడయ్యే అంశాల ఆధారంగా మరిన్ని కేసులు నమోదయ్యే అవకాశం ఉందని సమాచారం. దీంతో సీఎంఆర్ బియ్యం అప్పగింతల్లో నిబంధనలు పాటించని మిల్లర్లలో ఆందోళన నెలకొంది.

కొల్లూర్ ఓఆర్ఆర్ పైన ఘోర రోడ్డు ప్రమాదం.. ఇద్దరు మృతి

రామచంద్రపురం, అక్టోబర్25 : సంగారెడ్డి జిల్లా కొల్లూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓఆర్ఆర్‌పై జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. వివరాల్లోకి వెళ్తే.. సంగారెడ్డి జిల్లా కొల్లూర్ అవుటర్ రింగ్ రోడ్ పైన డివైడర్ మధ్యలో ఉన్న చెట్లకు నీళ్లు పోస్తున్న వాటర్ టాంకర్‌ను అతి వేగంగా వచ్చి అశోక్ లేలాండ్ వాహనం ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో అశోక్ లేల్యాండ్ వాహనంలోని డ్రైవర్ శ్రీనాథ్ (25) క్యాబిన్‌లో ఇరుక్కొని తీవ్ర గాయాలై మృతి చెందాగా చెట్లకు నీళ్ళు పడుతున్న జీహెచ్‌ఎంసీ సిబ్బంది శ్రీనివాస్ (30)అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాలను పటాన్చెరు ప్రభుత్వ దవాఖానకు తరలించారు.

కూరగాయల సాగుతో రైతులకు అధిక ఆదాయం

- గురజకుంటలో 58 మంది రైతులకు ఉద్యాన శాఖ రాయితీలు.. ఎకరాకు రూ.17,600 వరకు ఆర్థిక సాయం

కామారెడ్డి: రైతుల ఆదాయాన్ని పెంచి, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పంట మార్పిడిని ప్రోత్సహిస్తోందని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ తెలిపారు. కామారెడ్డి నియోజకవర్గంలోని గురజకుంట గ్రామంలో కూరగాయల సాగు చేస్తున్న 58 మంది రైతులకు ఉద్యాన శాఖ ద్వారా రాయితీలు మంజూరైనట్లు వెల్లడించారు.ఈ పథకం కింద కూరగాయల సాగుకు ఎకరాకు రూ.9,600, మల్చింగ్ విధానాన్ని అవలంబించేందుకు ఎకరాకు రూ.8,000 చొప్పున మొత్తం రూ.17,600 వరకు రాయితీ లభించనుంది. గురజకుంట గ్రామ రైతులకు సుమారు రూ.4 లక్షల మేర రాయితీలు మంజూరయ్యాయి. ప్రభుత్వ సహకారంతో సాగు ఖర్చులు తగ్గి, ఆదాయం పెరిగే అవకాశం ఉందని రైతులు ఆశాభావం వ్యక్తం చేశారు. రాయితీలు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్‌కు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా షబ్బీర్ మాట్లాడుతూ.. మార్కెట్‌లో డిమాండ్ ఉన్న కూరగాయల సాగును చేపట్టడం ద్వారా రైతులు మెరుగైన ఆదాయం పొందవచ్చని సూచించారు. మల్చింగ్ విధానం ద్వారా నేలలో తేమను కాపాడుకోవడంతో పాటు కలుపు మొక్కల పెరుగుదలను నియంత్రించవచ్చని, నీటి వినియోగాన్ని తగ్గించుకోవచ్చని వివరించారు. రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అనుసరిస్తూ ఉద్యాన శాఖ అధికారుల సలహాలు, సూచనలు పాటించాలని కోరారు.

అర్హులైన రైతులందరూ ప్రభుత్వ రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. రైతులపై పెట్టుబడి భారాన్ని తగ్గించి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు మహమ్మద్ ఇలియాస్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నాగన్నగారి నరేందర్ రెడ్డి, గురజకుంట సర్పంచ్ సంతోష్ రెడ్డి, తిప్పాపూర్ సర్పంచ్ కుంట లింగారెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల సంయుక్త కార్యదర్శిగా

ఎన్నికైన అంజత్ భాయ్‌కి ఘన సన్మానం

చేవెళ్ల అక్టోబర్ 25 విశాల జ్యోతి న్యూస్ ప్రతినిధి శ్రీపాల్

కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల సంయుక్త కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన అంజత్ భాయ్‌ని తంగడపల్లి యువ నాయకులు శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అంజత్ భాయ్ నివాసంలో యువ నాయకులు ఆయనను కలసి శాలువాలతో సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలి యజేశారు.

ఈ సందర్భంగా యువ నాయకులు ఖురేషి కాజా పాషా మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అంజత్ భాయ్ అందిస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు.

ఆయన సంయుక్త కార్యదర్శిగా ఎన్నికవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో పార్టీ అభివృద్ధికి మరియు చేవెళ్ల తంగడపల్లి ప్రజా సమస్యల పరిష్కారానికి మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు.తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన పార్టీ అధిష్టానానికి, తనకు అభినందనలు తెలిపిన తంగడపల్లి యువ నాయకులకు, కాంగ్రెస్ శ్రేణులకు అంజత్ భాయ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీని ప్రజాక్షేత్రంలో మరింత ముందుకు తీసుకెళ్లేందుకు శాయశక్తులా కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో గోంగుపల్లి రాఘు వేందర్ కాజా పాషా శ్రీకాంత్ చిన్న కరీం అమీర్ చింటూ గోంగుపల్లి శ్రీపాల్ తది తరులు పాల్గొన్నారు

దివ్యాంగుల సంస్థకు రెండేళ్లుగా రూ.16

లక్షల బిల్లులు పెండింగ్ హరీశ్‌రావు ఆగ్రహం

దివ్యాంగులు, ఒంటరి మహిళలు, వితంతువులకు ఉపాధి కల్పిస్తున్న సంస్థకు రెండేళ్లుగా బిల్లులు చెల్లించకపోవడం దుర్మార్గమని బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు విమర్శించారు. సంగారెడ్డి జిల్లాకు చెందిన జుబేదా బేగం నిర్వహిస్తున్న దివ్యాంగ్ సోలార్ సొసైటీ, దివ్యాంగ్ గార్మెంట్స్‌కు ఎస్సీ సంక్షేమ శాఖ హాస్టళ్లకు దుస్తులు కుట్టి సరఫరా చేసినందుకు రావాల్సిన రూ.16 లక్షల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ మేరకు హరీశ్‌రావు సోషల్ మీడియా వేదికగా స్పందించారు. జుబేదా బేగం దివ్యాంగులు, ఒంటరి మహిళలు, వితంతువులకు ఉపాధి కల్పించే లక్ష్యంతో సంస్థలను స్థాపించి నిర్వహిస్తు న్నారని పేర్కొన్నారు. ఎస్సీ సంక్షేమ శాఖ హాస్టళ్లకు దుస్తులు కుట్టి సరఫరా చేసినప్పటికీ, వాటికి సంబంధించిన బిల్లులు రెండేళ్లుగా చెల్లించకపోవడంతో సంస్థ తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటోందని తెలిపారు.బిల్లులు రాకపోవడంతో ఉద్యోగులకు జీతాలు చెల్లించలేని పరిస్థితి ఏర్పడిందని, బ్యాంకు రుణాల వాయిదాలు కట్టలేక సంస్థకు తాళాలు వేసే పరిస్థితి వచ్చిందని హరీశ్‌రావు పేర్కొన్నారు. దివ్యాంగులు, నిరుపేద మహిళల శ్రమకు సంబంధించిన బిల్లులను సైతం చెల్లించకపోవడం సిగ్గుచేటని విమర్శించారు.దివ్యాంగుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తున్నా మని చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం, వారి కష్టార్జితాన్ని చెల్లించడంలో ఎందుకు నిర్లక్ష్యం వహిస్తోందని ప్రశ్నించారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి పెండింగ్‌లో ఉన్న రూ.16 లక్షల బిల్లులనున్యాయం డిమాండ్ చేశారు

సోమవారం,
అక్టోబర్ 26, 2026

PRGI No: TGBIL/25/A0946
విశాలజ్యోతి
సమగ్ర తెలుగు దినపత్రిక

నామమాత్రంగా కొత్త ఓట్ల దరఖాస్తులు - ములుగులో 751 మాత్రమే

హైదరాబాద్: తెలంగాణలో ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా అభ్యంతరాలు, ఫిర్యాదుల సమయంలో కొత్త ఓటర్ల నమోదు కోసం అందిన దరఖాస్తుల సంఖ్య నామమాత్రంగా ఉంది. 'సర్?'లో భాగంగా ఆగస్టు 17 నుంచి అక్టోబర్ 7 వరకు ఫారం-6 ద్వారా 1,70,374 దరఖాస్తులు మాత్రమే అందాయి. ఎన్నికల సంఘం మాత్రం సుమారు 4.88 లక్షల దరఖాస్తులు అందినట్లు గతంలో ప్రకటన చేసింది. అయితే ఇవన్నీ అభ్యంతరాలు, ఫిర్యాదుల కాలంలో అందినవి కావని తెలుస్తోంది. అంతకు ముందు అందిన వాటిని కూడా కలిపారు.రాష్ట్రంలో 'సర్?' సర్వేలో భాగంగా ముసాయిదా జాబితా ప్రచురించిన రోజున ఓటర్ల నమోదు పత్రాలు సమర్పించకపోవడం, చిరునామా లేకపోవడం, శాశ్వత వలస, మరణం, డూప్లికేట్ ఓట్ల కారణంగా 73.39 లక్షల ఓట్లను తొలగించారు. అనేక చోట్ల అర్హులైన ఓటర్లు ఉన్నప్పటికీ, బీఎల్‌వోలు ఎలాంటి విచారణ లేకుండానే, వారిని తొలగించారని రాజకీయ పార్టీలు ఆరోపించాయి.ఏఎస్?డీడీ జాబితా నుంచి పొరపాటున తమ ఓటు తొలగిస్తే, ఫారం-6 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఎన్నికల అధికారులు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో పెద్ద సంఖ్యలో దరఖాస్తులు వస్తాయని అధికారులు అంచనా వేశారు. అయితే అభ్యంతరాలు, ఫిర్యాదుల సమయంలో కేవలం 1,70,374 దరఖాస్తులు మాత్రమే అందాయనేది గమనార్హం. దీనికి అదనంగా ఈ నెల 15, 16 తేదీలలో నిర్వహించిన శిబిరాల ద్వారా 36,771 దరఖాస్తులు అందాయి. అంటే 'సర్' కార్యక్రమంలో భాగంగా ఏఎస్?డీడీ జాబితా ప్రకటించిన తర్వాత, అభ్యంతరాలు, ఫిర్యాదుల సమయంలో అందిన మొత్తం ఫారం-6 దరఖాస్తులు కేవలం 2,07,146 మాత్రమే.ఏడాది ప్రారంభం నుంచి 10.45 లక్షల దరఖాస్తులుఈ సంవత్సరం ప్రారంభం నుంచి ఈ నెల 16వ తేదీ వరకు, కొత్త ఓటు నమోదు కోసం ఫారం-6 ద్వారా 10,45,519 దరఖాస్తులు అందాయి. వీటిలో ఇప్పటివరకు 5,12,960 దరఖాస్తులను ఎన్నికల అధికారులు ఆమోదించి, వారి పేర్లను తుది జాబితాలో చేర్చారు. సరైన పత్రాలు లేకపోవడం వల్ల 2,23,416 దరఖాస్తులు తిరస్కరించారు. మరో 3,09,143 దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయి. వీటిని కూడా పరిశీలించి, అర్హులైన వారిని నవంబర్ 9న ప్రకటించబోయే 'సర్-2026' తుది జాబితాలో చేర్చనున్నారు. సర్?లో భాగంగా కేవలం అభ్యంతరాలు, ఫిర్యాదుల స్వీకరణ కాలంలో కొత్త ఓటరు నమోదు కోసం అత్యధికంగా 39,101 దరఖాస్తులు హైదరాబాద్‌లో అందగా, అత్యల్పంగా 751 దరఖాస్తులు ములుగులో అందాయి.

అధిష్ఠానం పిలుపు ఢిల్లీకి తెలంగాణ బీజేపీ నేతలు

హైదరాబాద్, అక్టోబర్ 25: తెలంగాణలోని బీజేపీ కీలక నేతలకు పార్టీ అధిష్ఠానం నుంచి పిలుపు వచ్చింది. ఈ నేపథ్యంలో ఆదివారం కేంద్ర మంత్రి బండి సంజయ్, ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, పార్టీ ముఖ్య అధికార ప్రతినిధి ఎన్వీ సుభాష్‌లు హుటాహుటిన ఢిల్లీ బయలుదేరి వెళ్లారు. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాతోపాటు పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్‌తో వారు వేర్వేరుగా సమావేశం కానున్నట్లు తెలుస్తుంది.రాష్ట్రంలో చేపట్టనున్న కార్యక్రమాలు.. లోక్ తంత్ర్ బచావో ... అరాచక్ హటావో కార్యక్రమం, పార్టీ సంస్థాగత మార్పులు, రాష్ట్ర రాజకీయ పరిణామాలతోపాటు స్థానికంగా పార్టీ మరింత బలోపేతం కావడం కోసం అనుసరించాల్సిన వ్యూహంపై తెలంగాణ నేతలకు వారు దిశ నిర్దేశం చేయనున్నారని సమాచారం.అదీకాక తెలంగాణలో రానున్న ఎన్నికల్లో అధికారంలోకి రావడమే లక్ష్యంగా బీజేపీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. అందుకోసం గ్రామ స్థాయిలో పార్టీని పటిష్ఠ పరిచేందుకు చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది. ఇక నవంబర్‌లో అమిత్ షా, డిసెంబర్‌లో ప్రధాని మోదీ తెలంగాణలో పర్యటించనున్నారని సమాచారం. ఇప్పటికే ఉత్తర తెలంగాణలో బీజేపీ బలంగా ఉంది. అలాగే మిగిలిన ప్రాంతంలో కూడా పార్టీని మరింత బలోపేతం చేయడం ద్వారా అధికారం అందుకోవడమే లక్ష్యంగా బీజేపీ పావులు కదుపుతోంది.మరోవైపు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ వరుసగా రెండో సారి అధికారం అందుకోవాలని ఆలోచనతో ముందుకు సాగుతోంది. ఇక పదేళ్లు పాలించి.. ప్రస్తుతం ప్రతిపక్షానికి పరిమితమైన బీఆర్ఎస్ పార్టీ మళ్లీ పూర్వ వైభవం కోసం తన వంతు ప్రయత్నాలు ప్రారంభించింది. అలాంటి వేళ.. రాష్ట్రంలో అధికార పీఠాన్ని కైవసం చేసుకోవడమే లక్ష్యంగా బీజేపీ గట్టిగా ప్రయత్నాలు చేస్తోంది.

డ్రంకెన్ డ్రైవ్‌లో హల్‌చల్.. కానిస్టేబుల్‌ను కొరికిన ర్యాపిడో డ్రైవర్..

హైదరాబాద్ : నగరంలో డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల సందర్భంగా ఓ విచిత్ర ఘటన చోటుచేసుకుంది. మద్యం మత్తులో పట్టుబడిన ఓ ర్యాపిడో డ్రైవర్, విధుల్లో ఉన్న ట్రాఫిక్ కానిస్టేబుల్‌పై దాడి చేసి, కొరికి హల్‌చల్ చేశాడు. ఈ ఘటన చంద్రాయ ణగుట్ట సమీపంలో జరిగింది.వివరాల్లోకి వెళితే.. ట్రాఫిక్ పోలీసులు చంద్రాయణగుట్ట వద్ద డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో అజీజ్ అనే ర్యాపిడో డ్రైవర్‌ను ఆపి పరీక్షించగా, అతడు మద్యం సేవించినట్లు తేలింది. దీంతో పోలీసులు అతడిని అదుపులోకి తీసుకునేందుకు ప్రయత్నించారు. ఈ సమయంలో పోలీసుల నుంచి తప్పించుకునేందుకు యత్నించిన అజీజ్, ఓ ట్రాఫిక్ కానిస్టేబుల్‌ను కొరికాడు.అంతటితో ఆగకుండా రోడ్డుపై గట్టిగా అరుస్తూ హంగామా సృష్టించాడు. దీంతో అప్రమత్తమైన ఇతర పోలీసులు వెంటనే అతడిని అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. విధి నిర్వహణలో ఉన్న పోలీసుపై దాడి చేసినందుకు అజీజ్‌పై కేసు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనపై దర్యాప్తు కొనసాగుతోంది. డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడిన వ్యక్తి పోలీసుపైనే దాడికి పాల్పడటం స్థానికంగా కలకలం రేపింది.

భారతీయ సంస్కృతి, సంప్రదాయాలపై విదేశాల్లోనూ ఆదరణ పెరుగుతోంది

సిద్దిపేట జిల్లా, అక్టోబరు 25 : భారతీయ సంస్కృతి, సంప్రదాయాలపై విదేశాల్లోనూ ఆదరణ పెరుగుతోందని మెదక్ ఎంపీ రఘునందన్ రావు వ్యాఖ్యాని ంచారు. అమెరికాలోనూ అయ్యప్ప భక్తుల సంఖ్య క్రమంగా పెరుగుతోందని పత్రికల్లో కథనాలు వస్తున్నాయని పేర్కొన్నారు. (ఆదివారం) సిద్దిపేటలో ఘనంగా అలయ్ బలయ్ కార్యక్రమం నిర్వహించారు. కొండ మల్లయ్య గార్డెన్‌లో బీజేపీ సీనియర్ నేత దూది శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఎంపీ రఘునందన్ రావు పాల్గొని, మాట్లాడారు. భారతదేశం అంటేనే గొప్ప సంస్కృతి, సంప్ర దాయా లకు నిలయమని ఎంపీ రఘునందన్ రావు తెలిపారు. పార్టీలు, కులమతాలకు అతీతంగా అందరూ ఒక్కచోట చేరడం సంతోషకరమని చెప్పుకొచ్చారు. హైదరాబా ద్‌కే పరిమితం కాకుండా టైర్-2 నగరాల్లోనూ అలయ్ బలయ్ నిర్వహించడం అభినందనీయమని అన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రజలంతా కలిసి మెలిసి ఉండటమే అలయ్ బలయ్ స్ఫూర్తి అని చెప్పారు. ఇస్లామిక్ దేశాలైన గల్ఫ్ దేశాల్లోనూ బతుకమ్మ వేడుకలు నిర్వహిస్తున్నారని వెల్లడించారు.దేశాలు మారినా భారతీయ సంస్కృతి, సంప్రదాయాలపై అభిమానం తగ్గడం లేదని ఎంపీ తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా భారతీయ సంస్కృతి విస్తరిస్తు ండటం మనకు గర్వకారణమని అన్నారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలపై విదేశాల్లోనూ ఆదరణ పెరుగుతోందని మెదక్ ఎంపీ రఘునందన్ రావు వ్యాఖ్యానించారు. అమెరికాలోనూ అయ్యప్ప భక్తుల సంఖ్య క్రమంగా పెరుగుతోందని పత్రికల్లో కథనాలు వస్తున్నాయని పేర్కొన్నారు.

కుల, మత భేదాలు పక్కనపెట్టి ప్రజల మధ్య ఆత్మీయతను పెంచే కార్యక్రమాలు మరిన్ని జరగాలని ఆకాంక్షించారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎంపీ రఘునందన్ రావు పేర్కొన్నారు.

రేవంత్ అసమర్థతో హరిగోస పడుతున్న రైతాంగం : మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

మహబూబ్ నగర్ : మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి జిల్లాలోని పెద్దగూడెం తండాలో కరెంట్ కోతలతో ఎండిపోయిన వరి పంటలను బీఆర్ఎస్) శ్రేణులుతో కలసి పరిశీలించారు. రైతులతో మాట్లాడి వారి ఆవేదనను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మీడియాతో మాట్లాడారు.ఇది నిజమైన కరువు కాదని, ముమ్మాటికి కాంగ్రెస్ తెచ్చిన కరువని ఆరోపించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎల్ నినో పేరుతో కాలం వెలిబుచ్చు తున్నా రని విమర్శింఆచరు. పంటలు నష్టపోయిన రైతులకు రాష్ట్ర వ్యాప్తంగా సమీక్ష నిర్వహించి నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. వ్యవసాయంపై ప్రత్యక్షంగా,పరోక్షంగా రెండున్న ర కోట్ల మంది రైతులు ఆధారపడి ఉన్నార, ని వారంతా ప్రభుత్వంపై తిరగబడే అనివార్యత ప్రభుత్వమే కల్పించిం దని పేర్కొన్నారు. రైతులు అధైర్య పడొద్దని అండగా ఉంటామని, ప్రభుత్వంతో పోరాడి నష్టపరిహారం అందేలా చూస్తామని భరోసా ఇచ్చారు.కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలే ఓటు వేసినందుకు చెప్పుతో కొట్టుకుంటామని బహిరంగం చెబుతున్నా ఈ ప్రభుత్వానికి బుద్ధి రావడం లేదని విమర్శించారు.రేవంత్ రెడ్డికి కరెంట్ సరఫరాపై అవగాహన, సోయి లేదని అన్నారు. నేటికి శ్రీశైలం ప్రాజెక్టులో 70 టీఎంసీల నీటి లభ్యత ఉందని, నీటి లభ్యత ఉన్నా పాలమూరు, కల్వకుర్తి పంపులు నడుపతలేరని పేర్కొన్నారు. ప్రభుత్వాన్ని నడపడంలో ఘోరమైన వైఫల్యం చెందిందని వెల్లడించారు.ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు వాకిటి శ్రీధర్ , నందిమల్ల అశోక్, కె.మాణిక్యం, రఘువర్ధన్ రెడ్డి, రవిప్రకాష్ రెడ్డి, ధర్మా నాయక్, మాధవ్ రెడ్డి, సునీల్ వాల్మీకి, శంకర్ నాయక్, చిట్యాల రాము, నారాయణ నాయక్, టీక్యా నాయక్, గోవింద నాయక్, అలీం పాల్గొన్నారు.

ఎల్‌నినోను కూడా రాజకీయం చేస్తున్న బీఆర్ఎస్.. దానం నాగేందర్ విమర్శలు

హైదరాబాద్, అక్టోబర్ 25: ఎల్‌నినో లాంటి విపత్తులను బీఆర్ఎస్ రాజకీయాలకు వాడుకుంటోందని ఎమ్మెల్యే దానం నాగే ందర్ విమర్శించారు. ఈ మేరకు ఎల్‌ని నో నేపథ్యంలో ప్రభుత్వం చేపడుతున్న చర్యల గురించి ప్రస్తావించారు. దానితో పాటు.. ఆయన బీజేపీపై విమర్శలు గుప్పించారు. బీహార్, బెంగాల్, యూపీ రాష్ట్రాలలో ఓట్లను తొలగించడం ద్వారా బీజేపీ అధికారంలోకి వచ్చిందని దానం ఆరోపించారు. ఈ నేపథ్యంలో రాహుల్ గాంధీ పిలుపు మేరకు బీజేపీకి వ్యతిరేకంగా నవంబర్ 1న ఢిల్లోలోని రామ్‌లీలా మైదానంలో నిర్వహించే మెగా ర్యాలీలో పాల్గొనాలని కోరారు.'రాహుల్ గాంధీ పిలుపు మేరకు దేశంలోని ప్రతి ఒక్కరూ 'ఛలో ఢిల్లీ'కి రావాలి. ఎల్‌నినో విపత్తు ప్రభావంతో ప్రపంచం అతలాకుతలం అవుతుంటే..బీఆర్ఎస్ నాయకులు.. జాలీట్రిప్‌లో భాగంగా మేడిగడ్డ పర్యటనకు వెళ్లారు. విపత్తుపై కూడా బీఆర్ఎస్ రాజకీయం చేస్తోంది. ప్రాజెక్ట్ నిర్మిస్తే అది కూలిపోయింది. హైదరాబాద్ నీటి అవసరాల కోసం ఇప్పటివరకు మేడిగడ్డ నుంచి ఒక్క టీఎంసీ నీరు కూడా రాలేదు. హైదరాబాద్ భవిష్యత్ తాగునీటి అవసరాలను దృష్టిలో పెట్టుకొని రేవంత్ రెడ్డి ఒక ప్రణాళికతో ముందుకు వెళ్తున్నారు. ఈ క్రమంలో 2027 జనవరి నాటికి హైదరాబాద్‌కు మరో 5 టీఎంసీల నీరు రాబోతుంది' అని ఎమ్మెల్యే దానం వెల్లడించారు.

ఎన్నికల్లో ఓటరు నమోదే కీలకం

వరంగల్ : గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు కీలకమని మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకరరావు అన్నారు. వరంగల్ జిల్లా గీసుగొండలో మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అధ్యక్షతన మండల బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులతో సమావేశానికి ఎర్రబెల్లి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై పార్టీ కార్యకర్తలు, నాయకులకు దిశా నిర్దేశం చేశారు. అర్హులైన ప్రతి ఒక్క గ్రాడ్యుయేట్ ఓటరుగా నమోదు చేసుకునేలా విస్తృత కార్యాచరణతో ముందుకు సాగాలన్నారు.పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ గ్రామాల్లోని అర్హులైన పట్టభద్రులను గుర్తించి ఓటరు నమోదుపై అవగాహన కల్పించాలని కోరారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రుల భాగస్వామ్యం పెరిగేలా ప్రతి నాయకుడు, కార్యకర్త బాధ్యతగా కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి, సాంబారి సమ్మారావు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్ ప్రయాణికులకు టీజీఎస్ ఆర్టీసీ గుడ్‌న్యూస్.

హైదరాబాద్ : గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో నిత్యం ప్రయాణించే ప్రయాణికులు, పర్యాట కులు, వ్యాపార పనుల నిమిత్తం నగరానికి వచ్చే వారి సౌకర్యార్థం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఒక సరికొత్త పథకాన్ని అందుబాటులోకి తీసుకువచ్చింది. ప్రయాణికులకు ఆర్థిక భార తగ్గించడంతోపాటు సులభతరమైన ప్రయా ణాన్ని అందించే లక్ష్యంతో రూ.600 ధర కలిగిన 'వీక్లీ బస్ పాస్' ను ప్రారంభించింది. ఈ పాస్ కొనుగోలు చేసిన రోజు నుండి వరు సగా 7 రోజుల పాటు చెల్లుబాటు అవు తుంది.ఈ కొత్త వీక్లీ పాస్ ద్వారా ప్రయాణికులు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ఏసీ బస్సులతో సహా అన్ని రకాల సిటీ బస్సుల్లో అపరిమితంగా ప్రయాణించవచ్చు. అయితే కేవలం 'పుష్పక్ ఎయిర్‌పోర్ట్ లైనర్' సర్వీసులకు మాత్రం ఈ పాస్ వర్తించదని సంస్థ స్పష్టం చేసింది. ప్రస్తుతం అందుబాటులో ఉన్న రోజువారీ పాస్ నెలవారీ పాస్ సౌకర్యాలకు అదనంగా, ప్రయాణికులకు మరొక చవకైన, అనుకూల మైన ప్రయాణ ఎంపికను అందించడానికి టీజీ ఎస్ ఆర్టీసీ ఈ సరికొత్త నిర్ణయానికి శ్రీకారం చుట్టింది. ముఖ్యంగా హైదరాబాద్ నగరంలో స్వల్పకాలిక బస కోసం వచ్చే పర్యాటకులకు, వ్యాపారవేత్తలకు, వారం రోజులపాటు నిరంతరం క్యూర్ పరిధిలో ప్రయాణించాల్సిన వారికి ఇది ఎంతో ప్రయోజనకరంగా ఉంటుం ది.ఈ వీక్లీ పాస్ వల్ల ప్రయాణికులు 7 రోజుల వ్యవధిలో చేసే ప్రతి ప్రయాణానికి వేర్వేరుగా టికెట్లు కొనుగోలు చేయాల్సిన అవసరం ఉండదు. ఒక్కసారి పాస్ తీసుకుంటే 7 రోజుల పాటు నగరంలో ఏ సిటీ బస్సులోనైనా (పుష్పక్ బస్సు మినహా) నిరభ్యంతరంగా, వేగంగా ప్రయాణించవచ్చు. ఈ వీక్లీ పాసులు నగరంలోని అన్ని సిటీ బస్ పాస్ కౌంటర్లలో అందుబాటులో ఉంటాయి. అవసరమైన వారు తమ సమీపంలోని బస్ పాస్ కౌంటర్లలో కొనుగోలు చేయవచ్చని యాజమాన్యం వెల్లడిం చింది.ప్రజా రవాణా వ్యవస్థ వినియోగాన్ని మరింత ప్రోత్సహించడమే కాకుండా, నగర ప్రయాణికులకు అందుబాటు ధరలలో మెరుగైన ప్రయాణ సేవలు అందించే దిశగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు టీజీఎస్ ఆర్టీసీ వీసీ, ఎండీ వై.నాగిరెడ్డి పేర్కొన్నారు. హైదరాబాద్ నగరంలో వారం రోజులపాటు ప్రయాణించే వారందరూ ఈ రూ.600 వీక్లీ బస్ పాస్ సౌకర్యాన్ని వినియోగించుకోవాల్సిందిగా ఎండీ నాగిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

"VISHALA JYOOTHI" vide PRGI Registration No. "TGBIL/25/A0946" Printed by Published by DEVENDAR KUNTA on behalf of DEVENDAR KUNTA, printed atHAMARA WARANGAL PRINTERS AND GRAPHICS, H.NO: 25-8-182,BABUJI NAGAR, KAZIPET, WARANGAL, TELANGANA - 506003. and published at H.NO. 4-123/1,KUNTA WADA,RAIPARTHY, WARANGAL, TELANGANA - 506314. Editor DEVENDAR KUNTA, Cell : 9440711117.